## ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 02-12-2015**

చెన్నైలో భారీ వర్షాల కురవడం వల్ల జనజీవనం అస్తవ్యస్తం కావడం పట్ల ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తమిళనాడు ప్రభుత్వానికి అవసరమైన సహాయం అందించడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. తమిళనాడు అధికారులతో మాట్లాడి కావాల్సిన సాయం చేయాల్సిందిగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజీవ్ శర్మను కోరారు. సిఎం ఆదేశాల మేరకు తమిళనాడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జ్ఞాన్ దేసికన్ తో ఫోన్లో మాట్లాడారు. తమిళనాడుకు సహాయం చేయడానికి సంసిద్ధత వ్యక్తం చేశారు. ఎలాంటి సాయం కావాలని అడిగారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన దేసికన్ తమ ప్రభుత్వంతో సంప్రదించి, ఏ సహాయం కావాలో కోరుతామని వెల్లడించారు. తమిళనాడు నుంచి వచ్చే విజ్ఞప్తి మేరకు సాయం అందించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది.

**సిపిఆర్ఓ టు సిఎం**